REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

17-2-67 శుక్రవారం

ఆరు–ఆరు–ఆరు
మూడు ఆర్లు
సిగ్స్-డబుల్ సిగ్స్
666
ఇదీ యివ్వరి మా ఫోన్ నెంబరు
వాల్‌గ్యాస్ స్టౌల ఫోన్ నెంబరు
రెడ్డీ అండ్ రెడ్డీ
ట్రంకురోడ్డు – నెల్లూరు.

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 7



ఈ ఎండలకు చల్లని, తియ్యని
పార్లీస్ పానీయాలు
విజయ్ ఎంటర్‌ప్రైజెస్
(ట్రంకురోడ్డు – నెల్లూరు.)

### 15 తేది పోలింగు జరిగిన 7 స్థానాలు

# కాంగ్రెస్‌కు 5, స్వతంత్రపార్టీకి 2 రావచ్చు

## నాయుడు, కొండయ్య విజయం పొందగలరు

## నారాయణస్వామి, వెంకటరెడ్డి, రోశయ్యనాయుడుగారలు గెలుస్తారు

## ధనెంకుల నరసింహం విజయం ఖాయం: మహానంద గెలుపు అనుమానం

# శ్రీ రేబాల దశరథరామరెడ్డికి దిగ్విజయావకాశం

15 తేది పోలింగు జరిగిన కావలి పార్లమెంటు నియోజకవర్గంలోని 7 శాసనసభ స్థానాలలో 5 కాంగ్రెస్‌కు, 2 స్వతంత్రపార్టీకి రావచ్చునని పోలింగు ధోరణులను బట్టి మేము అభిప్రాయ పడుతున్నాము. కందుకూరులో పోటీ తీవ్రతరమైనది. కాని గెలుపు చెంచురామానాయుడుగారిదే కాగలదు. కావలిలో కొండయ్యవిజయాన్ని సందేహించాల్సిన అవసరంలేదు. కనిగిరిలో శ్రీ పులి వెంకటరెడ్డి. పొదిలిలో శ్రీ కాటూరు నారాయణస్వామి గెల్చితీరుతారు. కొండపికి సంబంధించి శ్రీ రోశయ్యనాయుడు గెలిచే అవకాశమున్నదని చెప్పారు కాని. ఓట్లు లెక్కించేవరకు చెప్పలేము. ఉదయగిరిలో స్వతంత్రపార్టీయుడైన శ్రీ ధనెంకుల నరసింహం ఢంకా బజాయించి గెలుస్తాడు, దర్శిలోవ హానందే రావచ్చునని చివరివార్త. మొత్తానికి ఈ 7 స్థానాల్లో 5 లేక 4 కాంగ్రెస్‌కు; అసలు స్వతంత్రపార్టీకి 1; చుక్కగుర్తు కాంగ్రెస్



వాదికి 1 రాగలవని చెప్పవచ్చు. కమ్యూనిస్టు రావడమంటూ జరిగితే కొండపిలోనే.


అందరికంటె అదృష్టవంతుడు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రేబాల దశరథరామరెడ్డి. అనూహితమైన మెజారిటితో దిగ్విజయాన్ని పొంది మిమ్ములను ఆశ్చర్యచకితులను చేయ బోతాడు.

కావలి, కందుకూరు ఎన్నికలవలెనే అన్ని నియోజకవర్గాలలో వుంటే, ఇక



ముందు పోటీకి ఎవ్వరూ ముందుకురాకని పించింది. అదేమి వుద్రేకవాతావరణం, అదేమి కోలాహలం, అదేమి గందరగోళం, అదేమి సంచలనం!!! కొండయ్యను రాకుండాచేయుటకు అనంవాళ్లు తమ సర్వశక్తిని కావలిలో ఎక్కాబిడ్డారో; చెందు

—కొరవ 12 వ పేజీలో



రేడియో స్కీము

మొదటి డ్రా 12-3-67

రూ. 20/- లకే రూ. 300/- లు విలువగల ట్రాన్సిస్టర్ రేడియో
(పోర్టబుల్ లేక టేబుల్ మోడల్ లేక కరెంటు రేడియో పొందవచ్చును.)

రూ. 20 లు చొప్పున 16 వాయిదాలు
ప్రతి నెల 12-వ తేది "డ్రా"

మెంబరుగా చేరదలచుకున్నవారు వెంటనే రూ. 20/- లు M.O. ద్వారాగాని, నేరుగాగాని ఈ క్రింది అడ్రసుకు పంపవలెను.

శ్రీ వెంకటేశ్వర రేడియో స్కీము నెం. 2 రు.

శ్రీ వెంకటేశ్వర రేడియో & ఎలక్ట్రికల్స్
ట్రంకురోడ్డు—నెల్లూరు

Dealers in : H. G. E. C. Sirco U. M. S. Grundig
RADIOS AND TRANSISTORS.



అల్లూరు నియోజకవర్గ ఓటర్లకు

విజ్ఞప్తి

మహాశయులారా!

విద్యావంతుడు - యువకుడు - అభ్యుదయ భావాలు కలిగిన సామ్యవాది - నిరాడంబర ప్రజాసేవకుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి మన నియోజక వర్గమునుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయుచున్నారు. వారు శాసనమండలి సభ్యుడుగా మండల సమస్యలపట్ల కృషిచేశారు. కరివెన రైతు సత్యాగ్రహములో పాల్గొని జైలులో నిర్బంధింపబడ్డారు. విజ్ఞులైన ఓటరు మహాశయులు

"సైకిల్" గుర్తుమీద ముద్రవేసి

శ్రీ బెజవాడ పాపిరెడ్డిని

ఎన్నుకొని ప్రజావిజయము చేకూర్చవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

—నియోజకవర్గ ఎన్నికల కమిటీ.




⊕ మిట్టాత్మకూరు కేసులో జీవితఖైదు
⊕ నందలగుంట వద్ద చోరీ-
ముద్దయిలకు 7 ఏళ్ల శిక్ష విధింపు
⊕ తోవుగుంటలో తల్లీ బిడ్డల ఆత్మహత్య
⊕ సూళ్లూరుపేటలో ముగ్గురు హఠాన్మరణం
⊕ కోటీశ్వరులనుచేసే కలిచేడు దుస్థితి-
ఒక విద్యార్థి వేదనాపూరిత గేయం
⊕ సంక్షిప్త వార్తలు-విశేషాలు

### నేరాలు : శిక్షలు

గూడూరు తాలూకా మిట్టాత్మకూరులో గున్నంరెడ్డి యానాదమ్మను కొట్టి చంపారని చిట్టేటి వెంకట సుబ్బయ్య, వట్టెంరెడ్డి కోటారెడ్డి, వల్లూరి గోపాలరెడ్డి, చిట్టేటి రమణయ్య, అల్లూరు శేషారెడ్డి, చిట్టేటి రమణయ్యలమీద మోపబడిన నేరాన్ని అడిషనల్ జిల్లాసెషన్సుజడ్జి శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిగారు విచారించి; మొదటి ముద్దయి చిట్టేటి వెంకటసుబ్బయ్యకు జీవితఖైదు విధిస్తూ; తక్కిన ఐదుమంది మీద నేరాన్ని త్రోసివేస్తూ 13 తేది తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ పక్షంగా అ. ప. ప్రా. శ్రీ కొండా రామచంద్రారెడ్డి, ముద్దయిల పక్షంగా శ్రీ ఎస్. రంగనాథం వాదించారు.

, , ,

కోవూరు తాలూకా నందలగుంటలో తేగపూడి వెంకురెడ్డిగారి ఇంటిజా పెద్దులోని రెండు బస్తాల వడ్లను దొంగలించుకొని పోతుండగా అడ్డగించిన పోలయ్యను కట్టేసి, కత్తులతో కర్రలతో బెదరించి పారిపోయారని 15 సార్లు జైలుశిక్ష అనుభవించిన మైదుకూరు స్వామిదాసు, 13 మార్లు కృష్ణ జన్మస్థానాన్ని చూచిన బాలు వెంకటయ్యల మీద మోపబడిన నేరాన్ని జిల్లా సెషన్సుజడ్జి శ్రీ పి. రామచంద్రరాజుగారు విచారించి ఇద్దరికి వివిధ సెక్షన్లక్రింద 7 సంవత్సరాలు మొదలు 3 మాసాలవరకు శిక్షలు విధిస్తూ; రెండవ ముద్దయికి అదనంగా రూ 50 లు జరిమానాకూడా విధిస్తూ 7 తేది తీర్పుచెప్పారు. ఈ శిక్షలన్నీ ఏకకాలమందు అనుభవించవలసినట్లు ఉత్తరువు చేశారు.

ప్రాసిక్యూషన్ తరఫుగా ప. పా. శ్రీ శ్రీ సి శ్రీనివాసులు, ముద్దయి తరఫుగా శ్రీ ఖాదర్ మొహిద్దీన్ వాదించారు.

రెండుమూడు కేసుల్లో ఇంతమాత్రం కేసు పెట్టబడి, శిక్షలు విధించబడితే పల్లెల్లో దొంగతనాలు అరికట్టబడ గలవు.

—కొరవ 11వ పేజీలో

### గ్రామోద్యోగులు

# సభలు జరపండి-
# సమస్యలు తెల్పండి!

—కార్యదర్శి విజ్ఞప్తి

నెల్లూరుజిల్లా గ్రామోద్యోగియుల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ వల్లూరు దశరథరామయ్య ఇట్లా వ్రాస్తున్నారు-

రాష్ట్రసంఘాధ్యక్షుని నాయకత్వాన ప్రభుత్వం వద్దకు రాయబారంపోగా ఈ క్రింది కోర్కెలు అంగీకరించారు. (1)జనవరి 1 తేది నుండి మూడురూపాయలు; ఏప్రెల్ నుండి ఆరురూపాయలు అలవెన్సు పెంచబడుతుంది. (2) గ్రామోద్యోగుల చట్టం శాసనసభలో ప్రవేశపెట్టుటకు ముందు రాష్ట్రసంఘంవారితో చర్చించి, తుదిరూపం ఇవ్వబడుతుంది (3)జిల్లాలలో అపరిష్కృతంగా వున్నసమస్యలు రివిన్యూ బోర్డుసభ్యులపర్యటనలో, జిల్లాసంఘాలతో చర్చించి, అత్యవసరమైతే పరిష్కరించబడుతాయి. (4)సంఘకార్యకర్తలు సంఘ కార్యకలాపాలు మీద గ్రామాన్నివదలిపోయేటప్పుడు శెలవులేకనే పోయే అవకాశం కల్పించబడుతుంది. (5) ఇప్పటి వరకు శాశ్వత ఖాళీస్థానాలలో పనిచేయు గ్రామాధికార్లనందరినీ ఖాయంచేయుదురు.

"మార్చి మొదటి వారంలో పిఠాపురం రాష్ట్ర మహాసభ ముందు పీటం వుంచుటకు కార్యవర్గం నిర్ణయించింది ఈలోగా తాలూకాసభలు జరిపి తమతమ అభిప్రాయాలను రాష్ట్రసంఘానికి తెలియజేయవలసివుంది. కావలి, సూళ్లూరుపేట, గూడూరు మహాసభలు ఇదివరకే జరిగివున్నాయి. తక్కిన తాలూకాలవారు కూడా వెంటనే సభలు జరిపి ఆస్థాయిలో అపరిష్కృతంగావున్న సమస్యలను నాకు తెలియజేయ వలసిందిగా కోరుతున్నాను".

— —

### పార్లమెంటు రిజర్వుడు స్థానం

# అంజనప్పగారికి ప్రచారం అవసరంలేదు - ఢంకా బజాయించి గెలుస్తారు!

కావలి పార్లమెంటు ఎన్నిక అయిపోయింది. శ్రీ రేబాల దశరథరామరెడ్డి ముందు ఎంత భయపడ్డాడో, ఇప్పుడు అంత ఘనవిజయం పొందబోతున్నాడు. 21 తేది నెల్లూరు పార్లమెంటు (రిజర్వుడు) ఎన్నిక జరగబోతుంది. ఈస్థానం విషయం సందేహమేలేదు;అడక్కపోయినా అంజనప్పగారే విజయంపొంది తీరుతారు. నెల్లూరు స్థానంలోని ప్రజలు అంజనప్పకు ఓటివ్వడానికి అలవాటు పడినారు; అందువల్ల అనుమానమేలేదు.



అసలు శాసనసభ స్థానాలుకంటే పార్లమెంటు స్థానాలేముఖ్యం. కాంగ్రెస్‌గెలుపు ఓటములుగాని, ఇందిరమ్మ వగైరాల నాయకత్వ బలాబలాలుగాని అంతర్జాతీయంగా విలువకట్టబడేది ముఖ్యంగా పార్లమెంటులో కాంగ్రెసుపొందే స్థానాలనుబట్టే. శాసనసభల్లో పదిస్థానాలు తగ్గినా, పదిహెచ్చినా లెక్కలేదు. పార్లమెంటులో ఈ హెచ్చు తగ్గులకు ప్రత్యేక ప్రాధాన్యత వుంటుంది. అందువల్లనే ఈసారి స్వతంత్రపార్టీ శాసనసభలకంటే పార్లమెంటుమీద ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించింది. పార్లమెంటు స్థానాలకోసంగా శాసనసభకు సంబంధించి ఏపార్టీతోనైనా పొత్తుందానికి ముందు వెనుకలాలోచించకుండా దిగింది. కడకు లెఫ్టుకమ్యూనిస్టులతోకూడా చేతులు కలుపుటకు సందేహించలేదు. అందువల్ల కాంగ్రెసుకు సంబంధించిగూడా పార్లమెంటు ఎన్నికలనుగూర్చి ప్రత్యేకశ్రద్ధ వహించవలసిన అవసరముంది.

ఈసారి అంజనప్పగారు విరమించుకుంటే బాగుంటుందను కున్నామంటే, వారు అందుకు అనర్హులనికాదు; తన కిచ్చిన ఉపాధిని నిలబెట్టుకోవడంలో వారు విరమించకపోతారనీ కాదు. అంజనప్ప నెల్లూరు వాడు కాదని వారిని విరమించుకోమని కోరారు. అంజనప్పగారి చదువు సంధ్యలు, సేవా కార్యక్రమ అంకురార్పణ జరిగింది నెల్లూరులోనే. కాకపోయినా ప్రాంతీయ దృక్పథంతో ఆక్షేపణలు చేయడం అనుచితమే. ఆంధ్రరాష్ట్రానికంతా కలసి మూడు రిజర్వుడు స్థానాలు మాత్రం కేటాయించినపుడు, స్థానికుడే కావాలను కోవడం ఉచితంకాదు. రెండుసార్లు పార్లమెంటు సభ్యుడుగా వుండిన అంజనప్పగారు విరమించుకుంటే మరో యువకుడికి అవకాశమొస్తుందని,

—కొరవ 11వ పేజీలో

ఎల్లప్పుడు మా నాగలి మార్కు క్రిమి సంహారక మందులువాడి మీ అమూల్యమైన పంటలను కాపాడండి.



ది ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్స్
ప్రైవేట్ లిమిటెడ్,
నెల్లూరు-2.

